# నరకపు బంధకముల నుండి విడిపించబడుట

## Snatched from the Corridors of Hell



*The story*

*of a transformed life*

**మార్పు చెందినటువంటి జీవిత సాక్ష్యము**

# ముందు మాట

నా జీవితంలో జరిగిన ఒక చిన్న కారణము చేత నా సాక్ష్యము వ్రాయలని నిర్ణయించుకొనడానికి ముందు, నేను చాలా ఆలోచింతిని. కాని నా జీవితములో జరిగిన ఈ ఆసాధరణ మరియు ప్రత్యేకమైన అనుభవాన్ని నేను పంచుకోవాలని నిర్ణయించుకొంటిని. ఈ సాక్ష్యము ద్వారా కృంగిపోయిన అనేక మందికి ఉపయోగకరంగా వుండాలని పంచుకుంటున్నాను.

నా అనుభవము ఇతరులకు ఉపయోగకరంగా వుండాలి. నా జీవితంలో జరిగిన సంఘటనలు అన్నింటిని దీనిలో పొందుపరచలేదు. ఎందు చేతననగా, కొన్ని సంఘటనలు వివరించాడానికే చాలా కష్టం. మరియు నిరీక్షణ లేని వారికి నిరీక్షణ ఇచ్చుటకు ఈ పుస్తకం ముద్రించబడినది. ఈ పుస్తకం చదివిన తరువాత నీవు నిజంగా మార్పు కొరుకుంటే నీ జీవితంలో అసాధరణమైన నూతన జన్మ, నూతన జీవితం, నూతన ఆరంభము వంటి క్రియలు జరుగవలెనని ఆశించుచున్నాను

చదువుతూ ఆనందించు.....

# నరకపు అంచుల నుండి విడిపించబడుట

ఈ కొద్ది పేజిల ద్వార నా జీవితంలో సత్యము మరియు జీవితానికి నిజమైన అర్ధము కనుగొనె వరకు, నా జీవితం ఎలావుంది అనే విషయమును పంచుకోవాలని ఆశిస్తున్నాను.

విచారకరమైన మరియు భాధాకరమైన జీవితాన్ని తలచుకోవడం చాలా కష్టమైన విషయం కాని, నా సాక్ష్యమును పంచుకోవడానికి మరియు నా జీవితాన్ని తిరిగి నిర్మించిన వానికి కృతజ్ఞత తెల్పడానికి నేను నా గతాన్ని జ్ఞాపకం చేసుకుంటున్నాను.

అంచులకు పడిపోయి  నిరీక్షణ లేక, సహాయమునకు ఎవరు రాని సమయమున మరణము తప్ప మరి ఏదియు వద్దు అనిపించిన సమయమున జీవితమును తిరిగి నిర్మించగలగిన వారు ఎవరు?

నేను చాలా సార్లు నాకు నేను వేసుకున్న ప్రశ్న? ఈ భూమిపై ఎందుకు జన్మించానా? నాకు ఇంత విచారకర జీవితం ఎందుకు? నేను పుట్టినది మొదలుకొని అపజయం, నిరాశలతో చిక్కుకొనియున్నాను.

మేము అదృష్ట నక్షత్రంలో జన్మించియున్నాము, మేము దురదృష్ట నక్షత్రంలో జన్మించి యున్నాము అని కొందరు అందురు. నాకైతే జవాబు చాలా త్వరగానే దొరికింది. అదేమనగా, నేను చాలా దురదృష్ట నక్షత్రంలో జన్మించియున్నాను.



చాలా మంది స్త్రీల వలె నా తల్లి కూడా తనొక మంచి వ్యక్తిని వివాహమాడెనని ఆయనతో కలిసి నడుచుకొని, సాయంకాలమున అతడు ఇంటికి ఒక పూలగుత్తితో వచ్చునని కలలు కనెను.

కాని వాస్తవిక జీవితానికి అది చాలా దూరమని, మా నాన్న చాలా

చెడ్డవాడని నా తల్లి త్వరగానే గ్రహించింది.

మా గృహములో జీవితము చాలా విచారకరముగా రోజు రోజుకు తగదాలు గొడవలు, హింసా, అశాంతితో నిండియుండెను.

మా కుటంబములో చిరునవ్వులేక, ఆనందం, సంతోషం లేక చెక్కిళ్ళపై కన్నీరు కారుతూ ఉండేది.

నాకు **4, 5** సంవత్సరాలు వుండే వయస్సులో కూడా గతమును గూర్చిన జ్ఞాపకాలు నన్ను బాధకు గురిచేస్తుండేవి.

ఆ జ్ఞాపకాలు ఇంకా నా మదిలోనే వున్నాయి. ఎందువలన అంటే చిన్న పిల్లలు ఇలా కొట్టబడుతున్నప్పుడు, వారి కళ్ళ ముందు వారి తల్లిని తిడుతూన్నప్పుడు ఆ జ్ఞాపకాలు వారి జీవితమంతా కళ్ళముందు మెదులుతుంటాయి. మెల్లగా వారిని లోతైన ఆగాధకరమైన విచారకరమైన జీవితంలోనికి నెట్టివేస్తాయి.

నాకు **7** సంవత్సరాలు వయస్సు వున్నప్పుడు నా జీవితం చాలా దుర్భరంగా వుండేది. దానికి నేను **"నరకంలో మొదటి అంచు"** అని పేరు పెట్టాను.

నాకు నడక వచ్చే సమయంలో నా తండ్రి కంటే ముందుగా నడవలనుకున్నప్పుడు నా తండ్రి నన్ను కొట్టెవాడు. నా జీవితంలో శాంతి లేక అతను దగ్గరకు వెళ్ళలన్నా, అతనితో మాట్లాడలన్నా ఇది సరియైన సమయము కాదు అని చాలా మదన పడుతూ వుండేవాడిని. అ విధంగా నా జీవితంపై చాలా ఒత్తిడి ఉండేది. రోజు రోజుకు ఈ నా పరిస్థితిని బట్టి నేను కోపం గల వ్యక్తిగాను, విశ్రాంతి లేని వ్యక్తిగాను, మాటలులేని వ్యక్తిగాను వుండేవాడిని.



ఒక సంఘటన నాకు ఎప్పుడూ గుర్తుకు వస్తుంది. అది ఏమనగా నా తండ్రి చాలా

కోపంగా, చాలా కృరంగా నా జుట్టు పట్టుకొని నన్ను పైకెత్తి నన్ను నేలకు విసిరి కొట్టాడు. అప్పుడు నా చెక్కిళ్ళపై కన్నీళ్ళు కారుతున్నాయి. అ సమయంలో చాలా భయభ్రాంతులకు గురి అయ్యి నా తండ్రిపై నాకు చెప్పలేనంత అసహ్యం కలిగింది. నా ముక్కు పగిలి, నా మొహాన్ని తలగడపై వుంచి తట్టుకోలెనంతగా నాకు నొప్పి కలిగింది.

ఆ రోజు గజ గజ వణుకుతూ నా తండ్రి కళ్ళలో చూస్తూ ఈ మాట చెప్పాను. "తండ్రీ నేను నిజం చెప్తున్నాను, నాకు 18 సంవత్సరాలు వచ్చాక నిన్ను చంపేస్తాను"

నేను పలికిన మాటలు ఆ దినము నుంచి ఈ దినము వరకు నా మదిని కలచివేస్తున్నాయి. సంవత్సరాములు గడిచనవి అయినను నా తండ్రిలో ఏ మార్పు కనబడలేదు. పరిస్థితులు ఇంకనూ హింసాత్మకంగా మారినవి నా తల్లి, తన పిల్లలమైన మా ముగ్గురిని (నాకు 9 సం॥, ఒకరికి 8 సం॥, ఇంకొకరికి 4 సం॥లు) వెంటపెట్టుకొని ఈ బాధల నుండి దూరంగా పరిపాయింది.

కాని మేము అప్పుడు ఆహారం కోసం చాలా శ్రమ పడాల్సివచ్చింది.



నా తల్లి పాచిపనులు చేసుకుంటూ మమ్మల్ని పోషించేది. కొన్ని సార్లు మేము తినడానికి ఆహారం కూడా వుండేది కాదు. నాకు 11సం॥ వయస్సునప్పుడు డబ్బు సంపాదించటం కోసం చాలా రాత్రి వరకు పనిచేసేవాడిని.

ఇన్ని కష్టాలతో పాటు నేను కుస్తీ పోటీలకు వెళ్ళేవాడిని. ఆ దినములలో కన్నీళ్ళు దిగమింగుకొని చాలా బాధ పడేవాడిని. కాని ఆ పరిస్థితులు నన్ను కుటుంబ అవసరాలు తీర్చగల ఒక ధైర్యశాలిగా తీర్చిదిద్దినవి.



నాకు వయస్సు పెరిగిన తరువాత నేను ఒక ప్రాముఖ్యమైన వ్యక్తిగా ఎదగాలని నిర్ణయించుకొంటిని. ఒక పెద్ద కంపెనీలో అమ్మకపు దారుడుగా (సేల్స్‌మెన్) చేరితిని. నా పనితనం మెచ్చి అందరికంటే ఎక్కువ జీతం ఇచ్చేవారు. నన్ను ఇతర దేశములైన మొరాకో, స్విట్జర్లాండ్, స్పెయిన్, మరియు గ్రీస్ దేశములకు పంపేవారు.

ఇది నా జీవితంలో సంతోషకరమైన కాలము పరిస్థితులు అనుకూలముగా మారి నా జీవితంలోనికి సంతోషం వచ్చింది.

ఎన్నివున్నాను నా గత జీవితం గూర్చిన జ్ఞాపకాలు నన్ను బాధపెడుతూ వుండేవి. నేను పడిన బాధలు నాకు కలిగిన ఆకలి మొదలగునవి అనుదినము నన్ను వేదిస్తూ అనేక వ్యాపారములు ప్రారంభించాడానికి పురికొల్పినవి.

నా మిత్రుని సహాయంతో ఒక వీడియో వ్యాపారమును ప్రారంభించితిని. ఈ వ్యాపారము ద్వారా గొప్ప లాభమును ఆర్జించితిని, కాని నాకు సంతృప్తి నివ్వలేదు. అప్పుడు నేను ఒక స్థిరాస్తి వ్యాపార సంస్థను ప్రారంభించితిని. అది మెల్లగ అభివృద్ధి చెందుతూ గొప్ప లాభాలు చేకూర్చింది దాని తర్వాత ఒక బంగారు నగలు వ్యాపారమును స్థాపించితిని, ఈ వ్యాపారములు ద్వారా నేనెంత సంపాదించుకొంటినో ఉహించుటకు మీకే విడిచిపెడుతున్నాను.



దీని ద్వారా నేనెంత సంపాదించితినో తెల్పడానికి చాలా సిగ్గుపడుతున్నాను. ఈ అన్ని రంగాల ద్వారా నేను ఒక సామ్రాజ్యాన్ని నిర్మించి

ప్రపంచవ్యాపార రంగములో ఒక ప్రాముఖ్యమైన వ్యక్తిగా ఎదిగితిని.

కేవలము దీని ద్వారా 20 సంవత్సరాల వయస్సులో నాకు కావాల్సిన ప్రతిదీ సంపాదించగలిగాను.



ఒక అందమైన కారు కొని, ఒక పెద్ద గృహమును కట్టించుకొంటిని. ఆ గృహములో స్విమ్మింగ్‌పూల్ అందులో చిన్న బోటు వుంది. ధనమును విచ్చల విడిగా ఖర్చు పెడుతూ అనేక స్థలములు తిరుగుతూ జీవితమును అనుభవించేవాడిని.

నా జీవితంలో ఏమి జరుగుతుందో గమనించు కోకుండా మెల్లగా **"నరకం యొక్క రెండవ అంచువరకు చేరితిని"** మీకు తెలుసు మన దగ్గర ఎక్కువ దబ్బు ఉన్నప్పుడు మన చుట్టూ అనేక మంది స్నేహితులు, బంధువులు వుంటారు. అప్పుడు నేనొక భయంకరమైన ప్రపంచములో అడుగుపెట్టాను. ఆ ప్రపంచములోనికి రావటానికి గాని, దాని గురించి తెలుసుకోవడానికి గాని ఎవరూ ఇష్టపడరు.

నా దాహమంతా ధనం, పరపతి, ఆనందం కోసం నేను ఇలాంటి ప్రజలను కలవడానికి, ఇలాంటి ప్రపంచములో అడుగుపెట్టాడానికి కారణమాయ్యేను.



ఆ ప్రపంచం ఎంటి అంటే నా స్నేహితులు కొందరు పడుపువృత్తి (వ్యభిచారం) మరికొంత మంది పురష సంయోగం (హోమోసెక్సువల్) లోను వుండేవారు. నేను చాలా మంది వ్యభిచారము చేసే యౌవ్వనస్థులతోను,

మత్తు మందులకు బానిసలైన వారితోను తిరిగేవాడిని.

నా గృహములో మద్యము ఏరులై పారుతు వుండేది. పార్టీలు పేరుతో అనేక దినములు స్నేహితులతో గడిపేవాడిని. ఈ విధమైన జీవిత విధానంలోనే ఆనందం దొరుకుతుంది అని భావించేవాడిని. చాలా అలసిపోయి ఇంటికి వచ్చేవాడిని. మళ్ళీ బాధలు మర్చిపోవడానికి పార్టీలకు వెళ్ళేవాడిని ఆ విధంగా నరకపు అంచుల్లో పడిపోవడం ప్రారంభమయ్యింది.

ఇక్కడ మీకు ఒక విషయాన్ని జ్ఞాపకం చేస్తాను. ఆ రోజు రాత్రి ఒక క్లబ్బులో పార్టీలో వుండగా మద్యం త్రాగుతూ, మత్తుమందుల పీల్చుతూ ఆనందంలో మునిగియుండగా ఆకశ్మాత్తుగా బయట వాహనము నిలుపు స్థలమందు ఒక శబ్ధం వినిపించగా అక్కడ కొంతమంది గుమిగుడారు, నేను అక్కడకు వెళ్ళిచూడగా అక్కడ పడిన వ్యక్తి నా స్నేహితుడు అతనికి మధ్యం ఎక్కువై, అతనికి అతనే తుపాకీతో కాల్చుకొని చనిపోయాడు. అతడు ఆ విధంగా నా కళ్ళముందే విలవిల లాడుతూ చనిపోయాడు. ఇది ఇలావుండగా నేను గాని, నా స్నేహితులు గాని అక్కడ వున్నవారు ఎవరూ ఏమీ చేయలేకపోయాము.



ఈ సంఘటన తర్వాత నేను చాలా దు:ఖములో మునిగిపోయాను. దీంతో నాకు అన్నింటి మీద ఆశచచ్చిపోయింది.

నాకు అన్నీ ఉన్నప్పటకీ నా హృదయము విచారంగా ఒంటరిగా వుండిపోయింది. ఎప్పుడైన ఒక రోడ్డు మీద ప్రయాణం చేస్తూ చివరికి ఎటువెళ్ళాలో ఎక్కడికి వెళ్ళాలో తెలియక ఉన్నటువంటి రోజు చూసారా?

ఈ సంఘటన అనేక సంవత్సరాలు నన్ను కలిచివేసింది. సంతోషం లేక జీవితంలో ఎదో ఒక క్రొత్త అనుభుతిని వెదుకుతూ గడపడానికి దారి



తీసింది. నేను ఎదురు చూస్తున్న అలాంటి ఒక క్షణం నా జీవితంలోనికి వచ్చింది.

వెనిస్సా (Vanessa) అను ఒక స్నేహితురాలు నా జీవితంలోనికి వచ్చింది. తరువాత మా ఇద్దరికి ఒక పాప పుట్టింది. వారి రాకతో ఒక వెచ్చని గూడు నిర్మించుకొన్నాను అనుకొంటిని సాయంకాలం ఇంటికి రాగానే మనస్సు ఎంత చిరగ్గా వున్నప్పటికీ ఒక మంచి నాన్నలా ఒక మంచి భర్తలా వ్యవహరించేవాడిని. ఇంట్లో ఒక విధంగా బయట చీకటి ప్రపంచపు స్నేహితులతో ఒక విధంగా వ్యవహరిస్తూ ద్వంద్వ పాత్ర పోషించేవాడిని.

1991వ సంవత్సరం డిశంబర్ నెలలో ఒక సాయంకాల సమయమున నా స్నేహితురాలు నా దగ్గరకు వచ్చి ఒక ఆశక్తికర విషయాన్ని నాతో చెప్పింది. అది ఏమిటంటే ఆమె నన్ను విడచి మరో వ్యక్తితో వెళ్ళిపోతున్నట్టు చెప్పింది. కొన్ని వారాల తర్వాత ఆమె నన్ను విడిచి వెళ్ళిపోయింది. నాకు ఇది సరిపోదు అన్నట్టు నాకు ఇంకో పరీక్ష ఎదురైయింది. ఆ క్షణాలు నన్ను విచారంలోకి, ఒంటరితనంలోకి నెట్టివేసాయి. తర్వాత నేను నిర్మించుకొన్న సామ్రాజ్యం ఒక పేక మేడలా కూలిపోయింది.

నేను మొదట స్థాపించిన వ్యాపారములో నష్టములు వచ్చినవి. ఇది నా జీవితాన్ని మార్చివేసింది. అదే సమయంలో స్థిరాస్తి వ్యాపారములో నష్టాలు వచ్చి అమ్మేయవల్సి వచ్చింది. మూడవ వ్యపారం కూడా సరియైన నిర్వహణ లేక మూసివేయవలసి వచ్చింది.

ఆ విధంగా నేను కలిగియున్న ప్రతీది కొల్పోవలసి వచ్చింది. ఇక నాకంటూ ఏమి మిగల లేదు నేను మీకు పైన చెప్పినట్టుగా నాకు కలిగిన ఈ దారుణమైన పరిస్థితితో పాటు మరొక సమస్య ఉత్పన్నమయింది.

అదేంటో! ప్రతీదీ అసాధారణమైన రీతిలో ఊహించని రీతిలో జరుగుతున్నాయి.

ఒక సాయంకాల సమయమున మేడపై ఒంటరిగా తిరుగుతున్నాను. విచారంతో కన్నీళ్ళు నా చెక్కిళ్లపై నుండి కారుతున్నాయి. మొట్టమొదటి సారి ఒంటరి తనం నన్ను వేధిస్తుంది. నిరాశ, నిస్పృహ నన్ను అలుముకున్నాయి. ఏడుపు ఆపుకోలేకపోయాను. నా జీవితం అంతా నా కళ్ళముందు కనిపిస్తుంది. నాకు అర్థం అయ్యింది నా జీవితనికి ఆఖరి దినం వచ్చేసింది. ఎందుకంటే ఇక ఈ జీవితాన్ని కొనసాగించడంలో అర్థం లేదు నా జీవితాన్ని నేను ముగించాలి అనుకున్నాను. జీవితం ఇలాంటి భయంకరమైన చీకటితో నిండిపోయింది. నాకు ఇక ఏ మార్గం కనిపించలేదు. నేను అణచివేయబడ్డాను. నేను చాల దు:ఖములో మునిగిపోయి నా ముందు ఒక గోడ కట్టబడి యున్నట్టుగా, అది చాలా ఎత్తుగా వుండుటవలన నేను వెలుతురును చూడలేక పోతున్నట్టుగా అనిపించింది.

ఆకాశంవైపు చూస్తూ, నా ఊపిరినంతా కూడగట్టుకొని, గట్టిగా అరుస్తూ ఇలా చెప్పాను "దేవుడా! నువ్వే గనుక వుంటే నాకు సహాయం చెయ్యి" లేదా నేను ఈ గృహముపై నుండి దుకేస్తాను దయచేసి నాకు సహాయం చెయ్యి అని. ఈ భాదను భరించలేను, ఈ జీవితాన్ని అంతం చేసుకోవడానికి నేను ఒక నిర్ణయం తీసుకుంటున్నాను దయచేసి నాకు సహాయం చెయ్యి అని చాలా సార్లు దేవుడ్ని అడిగాను.



ఒక్కసారిగా ప్రశాంతత నన్ను అవరించింది అని నాకు తెలిసింది. నా కన్నీరు ఆగిపోయింది దేవుడు నా మొర్ర ఆలకించాడని అర్థం అయ్యింది. వర్ణించలేని ఇలాంటి సంఘటన

జరిగింది. ఒక శుభవార్త నా చెవిని పడినట్లుగా నేను ఏదో గెలుచుకొన్నట్టుగా నాకు అనిపించింది తర్వాత నేను నిద్రకు ఉపక్రమించాను.

అప్పటి నుండి నా జీవితం మారిపోయింది. "ఊహించని కార్యము ఏదో నా జీవితంలో జరిగింది. నేను దీనంగా అరచిన అరుపు దేవునికి చేరింది ఇప్పుడు నేను చెప్పే విషయం మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది. అది మీరు నమ్మటానికే సమయం పడుతుంది.

నేను అనుభవించిన మొట్టమొదటి విషయం శాంతి, ఇప్పుడు నా మనస్సు చాలా ప్రశాంతంగా వుంది. వెంటనే, నేను ఫోన్ తీసుకొని కాలిడోనియాలో ( Caledonian) వున్న నా కుటుంబ సభ్యులకు ఫోను చేసితిని. వారు ఇంతకు ముందు నేను అనుభవిస్తున్న కష్టాలు గురించి విన్నారు. నన్ను అక్కడకు రమ్మని వారితో కలిసి వుండమని ఒత్తిడి చేశారు. కొన్ని నెలల తర్వాత నేను వారి దగ్గరకు వెళ్ళితిని.



రాజాధానికి కొన్ని కిలోమీటర్లు దూరంలో వున్న దంబియా (Dumbea) అనే ఒక చిన్న పట్టణంలో ఒక చిన్న పూరిగుడిసెను నా కోసం ఏర్పాటు చేశారు. ఇంతకు ముందు నేను నివసించిన పెద్ద గృహానికి, ఈ చిన్న గుడిసెకు చాలా వ్యత్యాసం వుంది. ఇక్కడ మరుగు దొడ్లు, స్నానల గదులు లేవు. అన్ని బహిరంగా చెయ్యాలి. నేను ఫ్రాన్స్‌లో వున్నప్పుడు పెరిపిజ్ఞాన్ (Perpignan) అనే నగరం చాలా సుందరంగా వుండేది. అక్కడ ఒక అందమైన పెద్ద భవంతిలో నేను నివసించే వాడిని

ఒక అందమైన కారు కలిగియుండేవాడిని ఏ విధంగా ఖర్చు చేయ్యాలో తెలియనంత ధన సమృద్ధి నా దగ్గర వుండేది.

ఒకప్పుడు కంపెనీలకు అధిపతిని ఇప్పుడు పూరి గుడిసెలో ఆధునిక సదుపాయాలు లేక కాలిడోనియా (New Caledonian) చెట్ల మధ్య నివసిస్తున్నాను. కాని ఈ జీవితాన్ని నేను అంగీకరించి ఆస్వాధిస్తున్నాను. నేను వుంటున్న స్థలం నుంచి 30 మీటర్ల దూరంలో వున్న నది ఒడ్డుకు తరచుగా వెళ్ళి ఆకాశంవైపు చూస్తూ దేవున్ని అడిగేవాడిని. దేవా! నన్ను నడిపించి, నాకు రూపాంతరత కలుగుచేయి.



పరిస్థితులు మారటం ప్రారంభమైనది. నేను దేవాలయమునకు వెళ్ళి అక్కడ క్రైస్తవులను కలిశాను. వారు అందరు చాలా సంతోషంగా వున్నారు. అక్కడ చాలా ప్రశాంతంగా వుంది అదంతా నాకు సంతోషంగా అనిపించింది. కాని ఇంకా కొన్ని విషయాలు నన్ను బానిసగా మిగిల్చాయి. ఇప్పటికి నేను రోజుకు 2,3 పెట్టెలు సిగరెట్లు కాలుస్తాను. ఇదంత బాధాకరమైన నా గతాన్ని తలుచుకొంటూనే నేను కాలుస్తూవుంటాను. కాని దేవుడు రోజు రోజుకు నా హృదయంలో మార్పును తీసుకువచ్చాడు.

నేను అప్పుడు క్షమాపణ కోసం వేడుకున్నాను. ఎందువలన అంటే క్షమా గుణం కలిగినవాడు దేవుడు మాత్రమే నన్ను రక్షించుటకు ఆయన తన ప్రాణాన్నే అర్పించాడు. నిజమే నేను మాట్లాడుతుంది రక్షకుడైన యేసయ్య కోసమే. ఆయనకు నా జీవితాన్ని అంకితం చేసాను. నేను ఈ నా అనుభవ సాక్ష్యము వ్రాస్తున్నాప్పుడు దేవుడు నన్ను పూర్తిగా మలిచాడు. నాకు జీవితాన్ని తిరిగి ప్రసాదించాడు. అన్ని వ్యసనాలు నుండి విడిపించాడు. ఆయన నన్ను నరకపు అంచుల నుండి విడిపించాడు అని రూఢిగా చెప్పగలుగుతున్నాను.

ఈ దినం యేసుతో గడిపిన ఈ అందమైన సమయం మరణము అంచులకు చేరుకుంటున్న నన్ను తప్పించి పూర్తిగా విడిపించింది.

## నేను పోగొట్టుకున్నదంతా తిరిగి దయచేసిన దేవుడు

దేవుడు నా జీవితానికి ఒక నూతన అర్థాన్ని ఇచ్చాడు. దేవుడు నాకు ఒక అందమైన భార్యను, ఇద్దరు కూతుళ్ళను ఇచ్చాడు. ఇప్పుడు మేము 20సంవత్సరాలుగా న్యూకాలిడొనియా (New Caledonian) అనే నగరంలో నివసిస్తున్నాము. ఒక సంఘాన్ని స్థాపించి దేవుని సేవ చేస్తున్నాము. నాకు మరొక ఆలోచన వుంది దేవుని అద్భుతాలు గూర్చి అన్ని చోట్ల, అన్ని సమయములయందు సాక్ష్యము ఇచ్చుటకు నన్ను పిలచియున్నాడు. ఇప్పటి వరకు నేను రాసినదంతా నా జీవితంలో అర్థభాగం మాత్రమే, ఎందుకంటే నేను పడిపోయిన స్థితి చాల భయంకరమైనది కాని దేవుడు నా జీవితంలో అద్భుతాలు చేసియున్నాడు. శాశ్వత మరణము నుంచి నన్ను తప్పించి యున్నాడు.



2008వ సంవత్సరంలో నేను ఫ్రాన్స్ అంతట ప్రయాణం చేసితిని. నా తండ్రి ఇంటికి చేరాను, ఒకప్పుడు నేను అతనిని చంపుతాను అని బెదిరించాను. అప్పుడు నాకు 7 సంవత్సరాలు మీకు గుర్తుందా? దానికి బదులుగా నేను ఆయన్ని చూచినప్పుడు అతన్ని కౌగిలించుకొని, ముద్దుపెట్టుకొని మనస్ఫూర్తిగా క్షమించియున్నాను.



ఇప్పుడు నాకు అతని మీద కోపం లేదు, అసహ్యం లేదు, పైగా అప్పుడప్పుడు కలుస్తువుంటాను కూడా, అతను పెట్టిన బాధలు అన్ని గుర్తుకు వస్తున్నాయి అయినా ఇప్పుడు నేను అతన్ని ప్రేమించుచున్నాను.

అలాంటి మార్పులు దేవుడు మాత్రమే చెయ్యగలడు. ఆయన నాలోవున్న అసహ్యాన్ని నిజమైన ప్రేమగా మలిచాడు. నా జీవితంలో జరిగిన సంఘటనలు అన్నింటికి మార్పు తెచ్చినవాడు ఎవరో నాకు తెలుసు. ఒక వేళ నేను యేసును నా జీవితములోనికి అంగీకరించలేకపోయినట్లయితే ఈ రోజు మీరు నా సాక్ష్యాన్ని చదువుతు వుండేవారు కాదు. ఎందుకంటే ఆ సంఘటనలు నాకు భరించలేనంతగా అన్యాయాన్ని, ఆవేధనను కలిగించాయి. ఆయనే లేకపోతే నా జీవితం అంతం అయిపోయుండేది.

ఈ నా సాక్ష్యమును చదువుతున్న వారందరికి మరి ముఖ్యముగా ఒంటరితనాన్ని అనుభవిస్తూ విపరీత బాధను భరిస్తూ దు:ఖంలో మునిగి మరణపు అంచులను చేరుతున్న వారికి నేను చెప్ప దలచుకున్న మాటలు.

ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధలగు లోకనాథులతోను ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము.
(ఎఫెసీ. 6:12)



మనము దేవునికి సంబంధించిన వారము కాకపోతే మనకు బలము ఉండదు, అంధకార చీకటి శక్తులుపై పోరాడలేము. అప్పుడు శారీకర మరియు ఆత్మీయ మరణము మన కోసం ఎదురుచూచును.

ఒకవేళ నీవు నిజముగా దేవుని వైపు తిరిగితే సరియైన మార్గములో నన్ను నడిపించుమని ఆయన్ని అడిగితే, బానిసత్వపు కోరల నుంచి నిన్ను

విడిపించడానికి ఎల్లప్పుడును సిద్ధంగా వుంటాడు నిరీక్షణను కోల్పోవద్దు అప్పుడు నరకపు బంధకములు నుండి విడిపించి దేవుని విజయమువైపు నడిపించును.



రోగముల చేత బాధపడుతున్న వారికి నేను చెప్ప దలిచిన మాటలు ఏమనగా మీరు కూడా మీ యొక్క హస్తములను దేవునికి అందించండి. మన భవిష్యత్తు మన చేతిలో లేదు అనుకోండి! మనం ఈ భూమిని ఎప్పుడు విడిచి పెడతమో తెలియదు. ఎందుకంటే మనము నిమిత్త మాత్రులము. కాని దేవుడు మనకు కొన్ని వాగ్ధానములు చేసియున్నాడు. నీ సమయము ఇంకనూ రానట్లైయితే అప్పుడు నీవు దేవుని మాటకు కట్టుబడియున్నావు.

నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను. అయినను మొత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి

మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్ధమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. (యెషయా. 53:4,5)

నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నా అంతరంగమునన్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము.

నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము.

ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు, నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.

సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు. కరుణా కటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు.

పక్షిరాజు యౌవ్వనమువలె నీ యౌవ్వనమును క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచుచున్నాడు.

యెహోవా నీతి క్రియలను జరిగించుచు బాధింపబడు వారికందరికి న్యాయము తీర్చును. (కీర్తనలు. **103:1-6**)

నీ శరీరము దర్శించుమని మరియు రోగముల నుండి విడుదల కలిగించుమని యేసును అడుగుము. నిశ్చయముగా దీనిని నమ్ము ఎందువలననంటే మీ జీవితంలో సాక్ష్యము ఇయ్యగల వాగ్దానము.

నరులు ఆశకలిగి యెహోవా అనుగ్రహము రక్షణ కొరకు ఓపికతో కనిపెట్టుట మంచిది (విలాప. **3:26**)

నేను కొన్ని విషయాలు దృఢ నిశ్చయముతో చెప్పగలను ఎందువలన అంటే నా జీవితంలో అనేకసార్లు అద్భుతమైన స్వస్థత పొందుకున్నాను. మరియు ఈ సాక్ష్యమును పంచుకొనుట ద్వారా ఈ పుస్తకమును ముగించాలని అనుకుంటున్నాను.

**2005**వ సంవత్సరంలో నాకు భయంకరమైన ఒక రోగం వచ్చింది. మెడ నొప్పితో భాదపడుతూ చాలా రోజులు లేవలేక మంచానికి అతుక్కుపోయాను. నా మెదడులో భయంకరమైన నొప్పి అనుభవిస్తూ వుండేవాడ్ని కాంతిని చూడలేక కళ్ళు తెరవలేక పోయేవాడ్ని, చాలా రోజులు నిద్రహారాలు లేకుండా గడిపాను.

ముఖ్యమైన సంగతులు మర్చిపోయేవాడిని, ఆ రోజు ఏ వారమో గుర్తుండేది కాదు, మాట్లాడడం చాలా కష్టంగా వుండేది. నా పెద్ద కుమార్తె మా కుటుంబ వైద్యుని రప్పించింది. ఆయన వచ్చి ఇది మెదడువాపు

వ్యాదేమో అని సందేహించి, వెంటనే నన్ను ఒక పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. అక్కడ వారు చాలా వైద్య పరీక్షలు చేశారు.



కొన్ని గంటల తర్వాత ఒక డాక్టరు బయటకు వచ్చి నా ప్రక్కన వున్న నా భార్యకు వైద్య పరీక్షలు రిపోర్టు అందచేశారు. ఆ డాక్టరు నాతో నిజం చెప్పేశారు. నేను భయంకరమైన వ్యాధితో హెర్పిటికోమెనింగక్షెన్‌సెఫిలిటిస్ (herpetic meningoencephelitis) అనే వ్యాధితో బాధపడుతున్నాను ఆ వ్యాది తగ్గడానికి ఒక 15 రోజులు కోర్సు వాడమని మందులు వ్రాసారు.

ఇలాంటి వ్యాధికి విరుగుడు మందు కనుక్కొవడానికి ముందు 70 శాతం మంది ప్రజలు మానసిక రుగ్మతతో బాధపడేవారు.

నాకు, నా భార్యకు మా కుటుంబ వైద్యులు, మరియు అ నరాల వైద్యులు కూడా నిజం చెప్పలేదు అనిపించింది.

అప్పుడు వైద్యులు నన్ను చిన్న గదిలో ఒంటరిగా పడుకోబెట్టారు. ఆ గదికి వచ్చి పోయే నర్సులు, మరియు ఇతరులు వారి ముక్కులకు మాస్కలను చేతులకు తొడుగులను వేసుకొని వచ్చేవారు. నా కేదో అంటకూడని వ్యాధి సోకింది అనుకున్నాను. నేను ఆ గదిలో ఒంటరిగా ఎన్నో గంటలు గడిపేవాడ్ని, ఆ సమయంలో నా రోగం స్వస్థత కోసం యేసుక్రీస్తును మనస్సులో ప్రార్థించే వాడిని, నా చుట్టూ ఏమి జరిగినా

ప్రశాంతంగా వుండేవాడిని.

కొన్ని దినముల తర్వాత వారు నన్ను మరియొక గదిలోనికి మార్చారు. అది మెదడు వ్యాధులకు సంబంధించినది. అక్కడ వుండే డాక్టరు నాకు ముందే తెలుసు. నేను ఉద్యోగం చేసేటప్పుడు పరిచయం, ఆ వైద్యుడు నన్ను బాగా చూచుకొనేవాడు. ఆ మందు ఏ విధంగా పనిచేస్తుందో చెప్పేవాడు. అయినా నాకింకా చాలా సందేహాలు ఉండేవి.



రోజులు గడుస్తున్న కొద్దీ నా కుటుంబం, మరియు నా సంఘము వారు ప్రార్థించేవారు. ఫలితంగా నా ఆరోగ్యం కుదుటపడటం ప్రారంభించిది. నా స్వస్థత చూచి, నాకు వైద్యం చేస్తున్న వైద్యులు ఆశ్చర్యపోయారు. 2 వారాలు తర్వాత నా ఆరోగ్యం బాగుపడింది. నాకు ఏమీ జరగనట్టుగా అనిపించింది. నాకు తెలుసు నా కుటుంబానికి తెలుసు, ప్రభువే స్వస్థత పరిచాడు.

కాని వైద్యులు నన్ను ఇంటికి పోనియ్యలేదు. నాలో ఇంకా ఏమైన ఆనారోగ్యం వుండేమో అని యం.ఆర్.ఐ స్కానింగ్ (MRI Scan) కోసం నన్ను ఆస్ట్రేలియాకు పంపిచాలి అని అనుకున్నారు.

నాకు, నా భార్యకు ఆస్ట్రేలియా వెళ్ళాలని లేదు, ఎందుకంటే ఏ విధమైన సందేహం లేదు, ప్రభువు నన్ను సంపూర్ణముగా స్వస్థపరచి యున్నాడని మా యొక్క విశ్వాసం కానీ వైద్యులు మమల్ని బలవంత పెట్టి మాకు మరో అవకాశం ఇవ్వలేదు.

కొన్ని రోజులు తర్వాత మేము ఆస్ట్రేలియా వెళ్ళాము. అక్కడ కొన్ని

రకాల వైద్య పరీక్షలు చేశారు. అక్కడవున్న ఒక వైద్యుడు రిపోర్టును తీసుకువచ్చి ఎలాంటి అనారోగ్యం లేదని నిర్ధారించారు. కాని, ఆయన మాటలు మాకు ఎలాంటి ఆశ్చర్యమును కలిగించలేదు. ఎందువలన అంటే ప్రభువు నన్ను స్వస్థపరచాడని సంపూర్ణముగా విశ్వాసించినాము. ఒక్క విషయం నాకు చెయ్యాలనిపించింది. అలా ఆఫీసులో కూర్చిని వుండగా "వందనాలు ప్రభువా, నీవెంత మంచి దేవుడవు" అని అరవాలనిపించింది.

ఈ విధంగా మన రోగముల నుంచి మనం విముక్తి పొందవచ్చు. ఆయన్ని నమ్మి విశ్వసించి ఆయన్ని అడిగినట్లయితే ఆయన మన మనవులను ఆలకించి, అంగీకరించి మేలు, స్వస్థత దయచేస్తాడు.

దేవుని చిత్తం అయితే మరియొక్క పుస్తకంలో నా కుమార్తె గురించి ఆమె ఏ విధంగా నా చేతుల్లో చనిపోవడానికి సిద్ధంగా వుండి తిరిగి బ్రతికిందో వివరిస్తాను. మరియు ఇతర అద్భుతాలు, దైవిక స్వస్థత గురించి పంచుకుంటాను. ఈ పుస్తకాన్ని ముగించడానికి ముందు ఏవిధంగా దేవునితో మాట్లాడాలో మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజు మీరు బాధపడుతున్నట్లయితే కొర్కెల చేత కట్టబడుతున్నట్లయితే మత్తుమందు, మరియు స్వయం సంపర్కం వంటి అనేకమైన బంధకాలు చేత కట్టబడినట్లయితే యేసు యొద్దకు రమ్మని ఆహ్వానం తెలియజేస్తున్నాను.

నేను నడిచియున్న అంధకార చీకటిలో మీరు ఉన్నట్లయితే యేసును మీ జీవితంలోనికి ఆహ్వానించండి. మీ జీవితాలను ఆయనకు అర్పించుకోండి. పాపములను క్షమించమని అడుగు, అప్పుడు యేసు నిశ్చయముగా మీ జీవితాలను మార్చివేయును.

నాతో కలిసి ఈ మాటలు చెప్పుము. **"దయకలిగిన దేవా! యేసు, నా రక్షకా వచ్చి నాకు సహాయము చేయుము. అందరికన్నా మిన్నగా నన్ను ఎరిగిన వాడవు నీవే, ఎందుచేతననగా నన్ను నీవే సృష్టించావు, నా భాద నీకు తెలుసు, కావున రమ్ము నీ నుండి దూరముగా వుంచిన**

**మరియు కట్టబడిన ప్రతి బంధకము నుండి నన్ను విడిపించు, నన్ను ఒక నూతన సృష్టిగా మార్చుము. నా అపరాధములు మన్నించి నా జీవితకాలమంతయు నన్ను నడిపించుము ఆమెన్"**

దేవునికి మహిమ చెల్లిస్తూ ఈ పుస్తకమును ముగిస్తున్నాను. దేవుడు తన అద్వితీయ కుమారుడును మన మధ్యకు పంపుట వలన మనము ఇంకను జీవిస్తున్నాము. అనే విషయాన్ని మనము అనుదినం జ్ఞాపకం చేసుకోవాలి. నేను యేసును కలవకపోతే ఇదంతా రాసేవాడ్ని కాదు. ఈ రోజు నేనొక సంతోషకరమైన వ్యక్తిని, ఈ నూతన జన్మను నేను అనుభవిస్తున్నాను. మరియు ప్రభువు సేవ చేయుచున్నాను.

మనము భూమి మీద ఉన్నందున అనేక కష్టాలు గుండా ప్రయాణం చేస్తుంటాము. అనేక సమస్యలు, మరియు అన్యాయము గుండా ప్రయాణము చేస్తున్నాము.



కాని యేసు తన శాంతిని నిజమైన సంతోషాన్ని అద్భుతమైన జీవితాన్ని మనకు ప్రసాదించును.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. (యోహాను. 3:16)

కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తు పక్షముగా మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాము. కావున దేవుడు మా ద్వారా వేడుకొనునట్టు మేము క్రీస్తుకు రాయబారులమై దేవునితో సమాధానపడుదని క్రీస్తు పక్షముగా మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాము(2కొరింధి. 5:20)

సాక్ష్యము ముగింపు . . .

మీరు నన్ను ఏమైనా ప్రశ్నలు అడగాలనుకుంటే, నేను మీకు సహాయపడగలిగితే, క్రైస్తవులను కలవాలను కుంటే, చర్చి వివారములు పొందాలనుకుంటే స్వచ్ఛగా నన్ను సంప్రదించవచ్చు.

email : temoignagewilliam@gmail.com
Or by mail :
William Theron
BP 14514 98803
Noumea

Nouvelle Caledonie.

ప్రత్యేక ధన్యవాధములు
Juliana Tessier
Pastor Michel Pimbe
My wife Devy
Wayaguine Meglia
Aline Autouard

Pastor Abdillahi Farah

మరియు దీనిని వ్రాయుటలో నాకు సహాయము చేసినవారికి, ప్రార్ధించినవారికి మన రక్షకుడైన యేసు దేవునికి మహిమ కలుగునుగాక. ఆమెన్

వివరములకు సంప్రదించండి :

పాస్టర్. వి. ప్రసన్న కుమార్,
డోర్ నెం. 1-193,
కొత్తపేట, కరప - 533 462
కరప మండలం, తూ॥గో॥జిల్లా



**CONTACT FOR COPIES**
Pastor. Prasanna Kumar Veedhi
Doo No. 1-193, Kothapeta, Karapa,
Karapa Mandal, E.G.Dist., A.P., India.
Email : prasannakumarveedhi@gmail.com
Contact : +91-9640872284

అనువాదకులు
Pastor. Elisha Raju Veedhi ఎలీషా రాజు వీధి
Pastor. Prasanna Kumar Veedhi ప్రసన్న కుమార్ వీధి
Pastor. Mahesh Dasi మహేష్ దాసి



నేను **1964** ఫిబ్రవరి **15**న ఉత్తర ఫ్రాన్స్‌లో వెలన్సె (Valenciennes) అనే పట్టణములో జన్మించాను. ఈ పుస్తకం భయంకరమై కుటుంబములో హింసాత్మకమైన సంఘటనలు తెలియ జేస్తుంది. నేను నా తల్లి అనుదినము బాధింపబడినవారము నా తల్లి ముగ్గురు పిల్లలతో గృహం నుండి పారిపోయింది.

నేను చాలా పేదరికంలో జీవించాను. ఇది చాలా బాధాకరమైన సంఘటన. నేను బాలునిగా యౌవ్వనస్తునిగా వున్నప్పుడు చాలా కష్టపడి పనిచేయ్యల్సి వచ్చింది. ధైర్యసాహాసాలతో చాలా త్వరితముగా వ్యాపారములో అభివృద్ధి సాధించాను. కాని అప్పుడు నరకపు అంచులకు చేరితిని.

ఈ పుస్తకం వ్రాయడంలో గల ముఖ్య ఉద్ధేశ్యం బాధలను అనుభవిస్తూ నిజమైన మార్పు కోరుకొనేవార్కి నిరీక్షణను అందించడం.

విలియమ్ తెరాన్ William THERON